క్లుప్తంగా

ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి



మెదక్ మున్సిపాలిటీ: తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినం (శోభకృత్ నామ సంవత్సరం) సందర్భంగా మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి ప్రజలకు మంగళవారం ఓ ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. ఈ కొత్త ఏడాదిలో అందరికీ శుభాలు జరగాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతోను ఉండాలని ఆకాంక్షించారు.

పంటల పరిశీలన



వరి పంటను పరిశీలిస్తున్న ఏఓ రాజేశ్

అల్లాదుర్గం(మెదక్): మండలంలోని గడిపెద్దాపూర్ గ్రామంలో రైతులు సాగు చేస్తున్న వరి పంటను వ్యవసాయాధికారులు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఈ రాజేశ్ మాట్లాడుతూ.. వరి అగ్గి తెగులు సోకుతుందని, అగ్గి తెగులు నివారణకు రైతులకు అవగాహన కల్పించామని తెలిపారు.

సన్మానం



డీఈఓ రాధాకృష్ణను సన్మానిస్తున్న దృశ్యం

మెదక్ కలెక్టరేట్: మెదక్ జిల్లా విద్యాధికారి రాధాకృష్ణకు ఉత్తమ అడ్మినిస్ట్రేటర్‌గా అవార్డును రాష్ట్ర ప్రభుత్వం అందించింది. మెదక్ జిల్లా ప్రైవేట్ పాఠశాల అసోసియేషన్ తరఫున మంగళవారం ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మెదక్ జిల్లా ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్ చౌదరి, ఉమ్మడి మెదక్ జిల్లా ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ కోశాధికారి జుబేర్ అహ్మద్, మెదక్ జిల్లా ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రవీందర్, సీతారాం, గంగాధర్ గౌడ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ స్థల పరిశీలన



మాట్లాడుతున్న మాధవానంద సరస్వతీ

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని నాగ్సాన్‌పల్లిలో నూతనంగా నిర్మించబోయే పోచమ్మ ఆలయానికి రంగంపేట పీఠాధిపతి మాధవానంద సరస్వతీస్వామి మంగళవారం స్థలాన్ని పరిశీలించారు. పురోహితుడు ఉమాశంకరశర్మ, సర్పంచ్ ఎల్లం, గ్రామస్తులు పాల్గొన్నారు.

'ప్లాట్లను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోండి'



ప్లాట్ల పత్రాలతో బాధితులు

మనోహరాబాద్(తూప్రాన్): కాయకష్టం చేసి కొనుగోలు చేసిన వెంచర్ ప్లాట్లను అక్రమంగా ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు బాధితులు మంగళవారం ప్లాట్ల వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే మండలంలోని కాళ్లకల్ గ్రామ శివారులోని ఆర్ఆర్‌సీ వెంచర్‌లో ప్లాట్లు కొన్నామన్నారు. ఈ ప్లాట్లను కాళ్లకల్‌కు చెందిన సీతారాంరెడ్డి, గిరిధర్‌రెడ్డి, మురళీధర్‌రెడ్డిలు తమ పట్టా భూమి అని ఆక్రమించుకున్నారని వాపోయారు. ఆరు నెలల క్రితం లేనిది ఇప్పుడు కబ్జా చేసి ప్రహరీ నిర్మించారని, వెంచర్ ప్రధాన రహదారిని ధ్వంసం చేశారని తెలిపారు. తమకు న్యాయం జరిగే వరకు పోరాడతామన్నారు. ఈ విషయమై వారిని ప్రశ్నిస్తే భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, ప్రాణహాని ఉన్నదని చెప్పారు. అనంతరం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఫిర్యాదు చేశారు. కాగా ఆర్ఆర్‌సీ వెంచర్‌లో ప్లాట్లు కొన్న వారిలో మంజుల, లావణ్య, ఉమ్మారెడ్డి, రాజు, శ్రీధర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

నేటి నుంచి చాకరిమెట్లలో విగ్రహ ప్రతిష్ఠ

శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధిలోని చాకరిమెట్ల శ్రీ సహకార ఆంజనేయస్వామి ఆలయం వద్ద నూతనంగా నిర్మించిన సీతారామచంద్రస్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవానికి నిర్వాహకులు ముమ్మరంగా ఏర్పాట్లు చేశారు. దాత దశరథ్‌రెడ్డి ఆలయ నిర్మాణం చేపట్టగా ఈ నెల 22 నుంచి 30 వరకు విగ్రహ ప్రతిష్ఠ నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు వేద పండితుడు శాస్త్రుల వామనశర్మ తెలిపారు. 22 నుంచి 24 వరకు విగ్రహ ప్రతిష్ఠ, 25 నుంచి 30 వరకు రామతారకమంత్ర హోమం, 30న సీతారామచంద్రస్వామి కల్యాణం నిర్వహించనున్నట్లు చెప్పారు.

గర్భిణులు పోషకాహారం తీసుకోవాలి

ఐసీడీఎస్ సూపర్‌వైజర్ భారతి



చిలప్‌చెడ్(నర్సాపూర్): చిట్కుల్ అంగన్‌వాడీలో వంట చేస్తున్న దృశ్యం

టేక్మాల్(మెదక్): గ్రామాల్లోని గర్భిణులు, బాలింతలు తీసుకునే పౌష్టికాహారంలో ఎటువంటి నిర్లక్ష్యం చేయరాదని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ భారతి సూచించారు. మంగళవారం టేక్మాల్ గ్రామ పంచాయతీ పరిధిలోని గొల్లగూడెం గ్రామంలో ఐదు అంగన్‌వాడీ సెంటర్‌లు కలిసి గర్భిణులు, బాలింతలకు పోషణ పక్వాడ్ వారోత్సవాల్లో భాగంగా అవగాహన కల్పిస్తూ, ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పోషణ పక్వాడ్ కార్యక్రమం ఏప్రిల్ 3 వరకు కొనసాగుతుందని, అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో విధిగా నిర్వహించాలని తెలిపారు. గర్భిణులు, బాలింతలు ఆకుకూరలతో పాటూ, పాలు, గుడ్లు తీసుకోవాలన్నారు. పోషకాహారం కల్గిన ఆహారాన్ని తీసుకుంటేనే ఆరోగ్యంగా ఉంటామన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్‌లు ప్రేమలత, సుమిత్ర, బుజ్జమ్మ, రాజేశ్వరీ, లక్ష్మి, నాగమణి, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

చిలప్‌చెడ్(నర్సాపూర్): పోషకాహారంతోనే ప్రతీ ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని మండల ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సంతోషిమాత అన్నారు. మంగళవారం మండలంలోని చిట్కుల్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం -1 లో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పలువురి దంపతులతో రాగులతో వంటకాలు తయారు చేయించారు. అనంతరం గర్భిణులు, బాలింతలు, మహిళలు పోషకాహారం భుజిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా సంతోషిమాత మాట్లాడుతూ.. వచ్చే నెల 3 వరకు పోషణ పక్వాడ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. తక్కువ ధరలో, ఇంట్లోనే ఉండే పోషక పదార్థాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ శ్యామల, తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

ఖేడ్ డిపో మేనేజర్ మల్లేశయ్య



మాట్లాడుతున్న డిపో మేనేజర్ మల్లేశయ్య

రేగోడ్(మెదక్): ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని నారాయణఖేడ్ ఆర్టీసీ డిపో మేనేజర్ మల్లేశయ్య అన్నారు. మండలంలోని పోచారం గ్రామంలో మంగళవారం ప్రజల వద్దకే ఆర్టీసీ కార్యక్రమాన్ని నిర్వహించారు. పోచారం మీదుగా జహీరాబాద్‌కు మధ్యాహ్నం వేళలో ఒక బస్సు సర్వీసును నడపాలని పోచారం సర్పంచ్ సునీల్ కుమార్ ఖేడ్ డిపో అధికారులను కోరారు. ఈ సందర్భంగా ఖేడ్ డిపో మేనేజర్ మాట్లాడుతూ.. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షితంగా ఉంటుందని తెలిపారు. శిక్షణ పొందిన డ్రైవర్లు ఉండటంతో గమ్యానికి క్షేమంగా చేరుకోవచ్చని సూచించారు. ఆర్టీసీ సేవలను వినియోగించుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో మార్కెటింగ్ సెల్ ఇన్‌చార్జ్ పాండు, గొల్ల బసిరాం, అంజయ్య, విఠల్, వీరయ్య, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అనుమతి లేని నిర్మాణాలపై చర్యలు



నోటీసులు ఇస్తున్న ఎంపీఓ లక్ష్మీనర్సయ్య

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలో అనుమతులు లేకుండా గోదాంలు, భవనాలను నిర్మిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని ఎంపీఓ లక్ష్మీనర్సయ్య అన్నారు. మంగళవారం మండలంలోని కాళ్లకల్ గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కలెక్టర్ ఆదేశాలకు గ్రామంలో, పరిశ్రమల వాడలో తిరిగి అనుమతులు లేని వారికి నోటీసులు అందించినట్లు తెలిపారు. కాగా అనుమతులు లేని 4 షెడ్లకు నోటీసులిచ్చినట్లు తెలిపారు. దళారులను నమ్మి పోసపోవద్దన్నారు. వీరి వెంట కార్యదర్శి శంకర్, తదితరులున్నారు.

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం



చెక్కులు అందిస్తున్న దృశ్యం

మెదక్ మున్సిపాలిటీ: సీఎంఆర్ఎఫ్ పేదలకు వరంలా మారిందని ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి అన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్స పొందిన వారికి 24 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో మెదక్ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు లావణ్యరెడ్డి, మెదక్ ఆత్మ కమిటీ చైర్మన్ అంజాగౌడ్, పీఎసీఎస్ చైర్మన్ హనుమంత్ రెడ్డి, కోఆప్షన్ నెంబర్ సయ్యద్ ఉమర్, సర్పంచ్‌లు శ్రీకాంత్, నర్సింలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జన చైతన్య యాత్రను జయప్రదం చేయండి

కొల్చారం(నర్సాపూర్): కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజావ్యతిరేక, సామ్యవాద, లౌకిక న్యాయ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 25న రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న జన చైతన్య బస్సు యాత్రను జయప్రదం చేయాలని సీపీఎం మెదక్ జిల్లా కార్యదర్శి నర్సమ్మ అన్నారు. మంగళవారం మండల కేంద్రం కొల్చారంలో యాత్రకు సంబంధించి పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కార్పొరేట్ విధానాలను వ్యతిరేకించేందుకు, ప్రజాస్వామ్యాన్ని సామాజిక న్యాయాన్ని కాపాడుకునేందుకు సీపీఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన జన చైతన్య యాత్రలు రాష్ట్రంలో జరుగుతున్నాయన్నారు. దానిలో భాగంగానే మార్చి 24న నిజాంబాద్‌లో మూడవ యాత్ర ప్రారంభమై మెదక్‌కు 25న జిల్లాలోని రామాయంపేట మండలానికి చేరుకుంటుందన్నారు. అదేరోజు మెదక్ లో నిర్వహించే బహిరంగ సభకు కార్మికవర్గం, రైతులు తరలి రావాలని కోరారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి సతయ్య, రాములు, శేఖర్, రాజు పాల్గొన్నారు.



చిన్నశంకరంపేట(మెదక్): పచ్చడి తాగుతున్న విద్యార్థులు



తూప్రాన్: పట్టణంలో..

పాఠశాలల్లో ఉగాది వేడుకలు

తూప్రాన్: పట్టణంలోని గీతా స్కూల్ ఉగాది వేడుకలను విద్యార్థులు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. తెలుగు ఉపాధ్యాయులు భిక్షపతి, స్వామి ఉగాది విశిష్టతను వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పి.రామాంజనేయులు, చైర్ పర్సన్ పి ఉష, పాఠశాల ప్రిన్సిపాల్ సీహెచ్. వెంకట కృష్ణారావు, ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ప్రేంరాజ్, ఉపాధ్యాయులు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని చందాపూర్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉగాది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి హెచ్ఎం జహిరొద్దీన్, ఉపాధ్యాయురాలు శోభరాణి పచ్చడిని తయారు చేశారు. హెచ్ఎం స్వప్న, ఉపాధ్యాయుడు పాల్గొన్నారు.

ఆహ్వానం



ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రికను అందిస్తున్న సీపీఎం నాయకులు

నర్సాపూర్: ఈనెల 25న మెదక్‌లో సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించే బహిరంగ సభలో పాల్గొనాలని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డిని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లేశం ఆహ్వానించారు. సీపీఎం ఆధ్వర్యంలో జన చైతన్య యాత్ర కొనసాగుతుందని, సభలో పాల్గొనాలని మల్లేశం ఎమ్మెల్యేను కోరారు. సీపీఎం నాయకులు ఉన్నారు.

ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న మురళీపంతులు

పెద్దశంకరంపేట(మెదక్): ఈనెల 23న పెద్దశంకరంపేట మండలంలో నిర్వహించే బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మురళీపంతులు అన్నారు. మంగళవారం స్థానిక బీఆర్ఎస్ కార్యాలయంలో ఎంపీపీ శ్రీనివాస్, జెడ్పీటీసీ విజయరామరాజు, మండల సర్పంచ్‌లు, ఎంపీటీసీలతో పాటు ప్రజా ప్రతినిధులతో కలిసి సమావేశం నిర్వహించి, ఆయన మాట్లాడారు. ఈనెల 23న జరగబోయే ఆత్మీయ సమ్మేళనానికి కార్యకర్తలు, అభిమానులు, ప్రజాప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **చాకరిమెట్లలో ఎమ్మెల్సీ పూజలు**



శివ్వంపేట(నర్సాపూర్): ఉమ్మడి జిల్లాలో ప్రసిద్ధి చెందిన చాకరిమెట్ల సహకార ఆంజనేయస్వామిని శాసనమండలి విప్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఫౌండర్, చైర్మన్ ఆంజనేయశర్మ ప్రత్యేక పూజలు చేసి, హోమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

◆ **ఆర్థికసాయం అందజేత**

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని రత్నపూర్ గ్రామానికి చెందిన చెమ్మని మల్లమ్మ అనారోగ్యంతో మంగళవారం మృతి చెందింది. దీంతో ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, జెడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తా రూ.5 వేల చొప్పున ఆర్థికసాయం పంపించడంతో స్థానిక ప్రజాప్రతినిధులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ వాణి, సర్పంచ్ సాలమ్మ, బీఆర్ఎస్ నాయకులు రాంమోహన్‌రెడ్డి, యదగిరి ఉన్నారు.

◆ **బస్సుజాత పోస్టర్ ఆవిష్కరణ**



కౌడిపల్లి(నర్సాపూర్): మండల కేంద్రం కౌడిపల్లిలో సీపీఎం ఆధ్వర్యంలో ఈనెల 25న జరిగే బస్సుజాత కార్యక్రమం వాల్‌పోస్టర్ మంగళవారం ఆవిష్కరించారు. సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యురాలు నర్సమ్మ ఆధ్వర్యంలో వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. ప్రజాసమస్యల పరిష్కారంలో సీపీఎం ముందుంటుందన్నారు. ఈనెల25న మెదక్ జిల్లాలో బస్సుజాత జరుగుతుందని విజయవంతం చేయాలన్నారు.

◆ **శివ్వంపేటకు బదిలీ అయిన ఆర్ఐ**

మనోహరాబాద్(తూప్రాన్): మండల తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐగా పనిచేస్తున్న సునీల్ చౌహాన్‌ను శివ్వంపేటకు బదిలీ అయ్యారు. శివ్వంపేటలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న దీక్షిత్ మనోహరాబాద్‌కు వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్ఐ చౌహాన్‌ను వీఆర్ఏలు సన్మానించి వీడ్కోలు పలికారు.

◆ **పరీక్ష కేంద్రాల పరిశీలన**

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రం చేగుంటలోని ఇంటర్ పరీక్ష కేంద్రాలను ఇంటర్ పరీక్షల జిల్లా నోడల్ అధికారి సత్యనారాయణ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో 31 పరీక్ష కేంద్రాల్లో ఇంటర్ విద్యార్థులు పరీక్షలు రాస్తున్నట్లు తెలిపారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయని నోడల్ అధికారి తెలిపారు.

◆ **మొక్కల పరిశీలన**

కౌడిపల్లి(నర్సాపూర్): మండల కేంద్రం కౌడిపల్లిలో 765డీ జాతీయ రహదారి వెంట మొక్కలు నాటే పనులకు ఇన్‌చార్జి ఎంపీఓ వెంకటేశం, ఉపాధిహామీ ఏపీఓ పుణ్యదాస్ పరిశీలించారు. జిల్లా అధికారులు ఆదేశాల మేరకు జాతీయ రహదారి వెంట మూడు వరసల్లో మొక్కలు నాటి సంరక్షించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

◆ **షేడ్‌నెట్ ఏర్పాటు చేయాలి**

చిలప్‌చెడ్(నర్సాపూర్): గ్రామాల్లోని నర్సరీల్లో వేసవి కాలంలో మొక్కలు కాపాడుకోవడానికి తప్పనిసరిగా షేడ్‌నెట్ ఏర్పాటు చేసుకోవాలని ఎంపీడీఓ శశిప్రభ అన్నారు. మంగళవారం ఆమె మండలంలోని సోమక్కపేట్ పంచాయతీ రికార్డులు, గ్రామంలోని నర్సరీని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి అధికారులు, పాలకులతో పాటు, గ్రామస్తుల సహకారంతోనే సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ స్రవంతి, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు లక్ష్మణ్, ఇన్‌చార్జ్ కార్యదర్శి భూమేష్, తదితరులు పాల్గొన్నారు.

◆ **నిరుద్యోగుల నిరసన**

రేగోడ్(మెదక్): టీఎస్‌పీఎస్సీ లీకులకు వ్యతిరేకంగా మండల కేంద్రం రేగోడ్‌లో మంగళవారం నిరుద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మహేశ్, అజయ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కుల రక్షణకు కృషి



మాట్లాడుతున్న ఎంపీపీ నర్సింగ్‌రావు, ఆయా శాఖల అధికారులు

నర్సాపూర్: ఆయా శాఖల అధికారుల సహకారంతో బాలల హక్కులను కాపాడేందుకు కృషి చేస్తామని ఎంపీపీ అధ్యక్షుడు నర్సింగ్‌రావు అన్నారు. మంగళవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన మండల బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆయా శాఖలకు చెందిన అధికారుల సహకారంతో బాలల హక్కులు కాపాడడంతో పాటు బాలల స్నేహపూర్వక గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. గ్రామాల్లో గ్రామస్థాయి బాలల హక్కుల పరిరక్షణ కమిటీలు ఏర్పాటు చేయాలని ఆయన అధికారులను కోరారు. బాలకార్మికులు, అక్రమ దత్తత, బాల్య వివాహాలు, పిల్లలపై వేధింపులు తదితర అంశాలపై దృష్టి పెట్టి ఆయా ఇబ్బందుల నుంచి బాలలను కాపాడేందుకు అందరం కలిసి కట్టుగా కృషి చేద్దామని అన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ మార్టిన్‌లూథర్, ఎస్ఐ శివకుమార్, మున్సిపల్ కమిషనర్ వెంకట్‌గోపాల్, సీడీపీఓ హేమభార్గవి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు జితేందర్‌రెడ్డి, ఎంఈఓ బుచ్యానాయక్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, జిల్లా బాలల పరిరక్షణ విభాగం సిబ్బంది ఆంజనేయులు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పట్టుదలతో చదువుకోవాలి



మాట్లాడుతున్న జెడ్పీటీసీ మహేశ్‌గుప్తా

శివ్వంపేట(నర్సాపూర్): విద్యార్థులు పట్టుదలతో చదువుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని జెడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తా అన్నారు. మంగళవారం శివ్వంపేట ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులతో అవగాహన సదస్సు నిర్వహించారు. పదిలో మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థికి రూ.10 వేలు, రెండవ ర్యాంకు విద్యార్థికి రూ.5 వేల నగదు అందజేస్తానని చెప్పారు. మండలంలోని 650 మంది పదో తరగతి విద్యార్థులందరికి పరీక్ష సామగ్రి అందిస్తానని చెప్పారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

వెల్దుర్తి మండలం ధర్మారం గ్రామంలో నిర్మిస్తున్న ఉమా ధర్మలింగేశ్వర ఆలయ నిర్మాణానికి రూ.51,000 వేల నగదు విరాళం సర్పంచ్ శంకర్ రెడ్డి బృందానికి అందజేశారు. కార్యక్రమంలో ఆలయ నిర్మాణ నిర్వాహకులు, సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, ఉప సర్పంచ్ పద్మ, బీఆర్ఎస్ నాయకులు కృష్ణారావు, పోచగౌడ్, గౌరిశంకర్, కొండల్, లక్ష్మి నర్సయ్య, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

నేరాల నియంత్రణకే 'కమ్యూనిటీ కనెక్ట్'

తూప్రాన్ డీఎస్పీ యాదగిరిరెడ్డి



మాట్లాడుతున్న డీఎస్పీ యాదగిరిరెడ్డి

వెల్దుర్తి(తూప్రాన్): మాసాయిపేట మండలంలోని కొప్పులపల్లిలో వెల్దుర్తి పోలీస్ శాఖ, మండల కేంద్రం మాసాయిపేటలో చేగుంట పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వేర్వేరుగా కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా సరైన పత్రాలులేని పలు ద్విచక్ర వాహనాలు, ఆటోలు సీజ్ చేశారు. ఆన్‌లైన్ మోసాలు ఇటీవల పెరుగుతున్న దృష్ట్యా సైబర్ నేరాలపై ఆయా గ్రామాల్లో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తూప్రాన్ డీఎస్పీ యాదగిరిరెడ్డి, తూప్రాన్ సీఐ శ్రీధర్, ఎస్ఐలు మధుసూదన్‌గౌడ్, సురేశ్‌కుమార్, సందీప్ రెడ్డి, రవికాంతరావు, మాసాయిపేటలో రామాయంపేట సీఐ చంద్రశేఖర్‌రెడ్డి, సర్కిల్ ఎస్ఐలు ప్రకాశ్‌గౌడ్, సుభాష్‌గౌడ్, రంజిత్, నర్సింలు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ



పరీక్ష సామగ్రితో విద్యార్థులు

టేక్మాల్(మెదక్): పదవ తరగతి వార్షిక పరీక్షల్లో ప్రతి ఒక్క విద్యార్థి ఆందోళనకు గురి కాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసి మొదటి తరగతిలో ఉత్తీర్ణత సాధించాలని టేక్మాల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సంగమేశ్వర్ గౌడ్ తెలిపారు.మంగళవారం టేక్మాల్ మండల పరిధిలోని కుసంగిలో చైతన్య యూత్ అధ్యక్షులు సంగమేశ్వర్ గౌడ్ సహకారంతో చైతన్య యూత్ ఆధ్వర్యంలో కుసంగి ఉన్నత పాఠశాలలో 10 వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉన్నత పాఠశాల హెచ్ఎం గోవర్ధన్ రాథోడ్, మాజీ సర్పంచ్ మొగుల్ రెడ్డి, సీనియర్ నాయకులు రామగళ్ల అంజయ్య, పాఠశాల విద్యా కమిటీ మాజీ చైర్మన్ నారాయణగౌడ్, మండల ఎన్ఎస్‌యూఐ ప్రధాన కార్యదర్శి వెంకట్‌గౌడ్, యూత్ కార్యవర్గ సభ్యులు అనిల్‌గౌడ్, మల్లేశ్‌గౌడ్, ప్రసాద్‌గౌడ్, అంజిగౌడ్, గజానంద్, పాండు, అభిలాష్, కృష్ణ, మురళి, ప్రసాద్ పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన అధికారులు



నర్సాపూర్ అర్బన్ పార్కులో మొక్కలు నాటుతున్న అటవీ శాఖ అధికారులు, సిబ్బంది

నర్సాపూర్: ప్రపంచ అటవీ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం స్థానిక అటవీ శాఖ అధికారులు అటవీలో మొక్కలు నాటారు. స్థానిక అటవి శాఖ రేంజ్ అధికారి అంబర్‌సింగ్ ఆధ్వర్యంలో సిబ్బంది అర్బన్‌పార్కులో పలు మొక్కలు నాటారు. సెక్షన్ ఆఫీసర్ బాలేశ్ , సిబ్బంది పాల్గొన్నారు.

పెద్దశంకరంపేట(మెదక్): ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటిన మొక్కలను సంరక్షించుకోవాలని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ వికాస్ అన్నారు. మంగళవారం స్థానిక ఫారెస్ట్ రేంజ్ కార్యాలయంలో అటవీశాఖ అధికారులతో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎల్బీవో ప్రవీణ్, సర్పంచ్ లక్ష్మి, సిబ్బంది మనస్విని, స్రవంతి, తదితరులున్నారు.

'కంటివెలుగు' ప్రారంభం



రామాయంపేట(మెదక్): కంటివెలుగు క్యాంప్‌ను ప్రారంభిస్తున్న కౌన్సిలర్

రామాయంపేట(మెదక్): మున్సిపాలిటీ ఆరో వార్డు కౌన్సిలర్ శోభ ఐదో వార్డులో కంటివెలుగు క్యాంప్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ చంద్రం, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు సరాపు యాదగిరి, మున్సిపల్ కౌన్సిలర్లు గజవాడ నాగరాజు, దేమె యాదగిరి, సుందర్‌సింగ్, చిలుక గంగాధర్, బొర్ర అనిల్‌కుమార్, నాయకులు కొండల్‌రెడ్డి, రాజు, కిషన్, యాదగిరి, మల్యాల కిషన్ పాల్గొన్నారు.

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని చిన్నగొట్టిముక్ల గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని ఎంపీపీ కల్లూరి హరికృష్ణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాలమణి, ఎంపీటీసీ దశరథ్, ఉప సర్పంచ్ భిక్షపతిరావు, వైద్యురాలు ప్రియాంక, బీఆర్ఎస్ నాయకులు నారాయణరావు, యదగిరిరావు, పాపయ్యచారి, హర్షనాయక్ తదితరులు ఉన్నారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు



నర్సాపూర్: పూజలు చేస్తున్న అర్చకుడు

నర్సాపూర్: పట్టణంలోని బస్టాండ్ హనుమాన్ ఆలయంలో మంగళవారం అమావాస్యను పురస్కరించుకొని ప్రత్యేక పూజలు చేపట్టారు. ఆలయ అర్చకుడు హరిప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజల అనంతరం అన్న ప్రసాదం భక్తులకు అందజేశారు. కాగా ప్రతీ అమావాస్య రోజున ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు చేసి, అన్నదానం ఉంటుందని ఆలయ అర్చకుడు చెప్పారు.

కౌడిపల్లి(నర్సాపూర్): మండల కేంద్రం కౌడిపల్లిలో గౌడసంఘం ఆధ్వర్యంలో నిర్మించిన రేణుకా ఎల్లమ్మ ఆలయంలో కంచన్‌పల్లి గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ పట్లూరి బాలకిషన్‌రావు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద అన్నదానం ఏర్పాటు చేశారు. ఆలయ అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో గౌడసంఘం నాయకులు దుర్గాగౌడ్, పండరీకంగౌడ్, కృష్ణాగౌడ్, మనోహర్‌గౌడ్, సుధాకర్‌రావు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి



మెదక్ మున్సిపాలిటీ: తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినం (శోభకృత్ నామ సంవత్సరం) సందర్భంగా మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి ప్రజలకు మంగళవారం ఓ ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. ఈ కొత్త ఏడాదిలో అందరికీ శుభాలు జరగాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతోను ఉండాలని ఆకాంక్షించారు.

పంటల పరిశీలన



వరి పంటను పరిశీలిస్తున్న ఏఓ రాజేశ్

అల్లాదుర్గం(మెదక్): మండలంలోని గడిపెద్దాపూర్ గ్రామంలో రైతులు సాగు చేస్తున్న వరి పంటను వ్యవసాయాధికారులు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఈ రాజేశ్ మాట్లాడుతూ.. వరి అగ్గి తెగులు సోకుతుందని, అగ్గి తెగులు నివారణకు రైతులకు అవగాహన కల్పించామని తెలిపారు.

సన్మానం



డీఈఓ రాధాకృష్ణను సన్మానిస్తున్న దృశ్యం

మెదక్ కలెక్టరేట్: మెదక్ జిల్లా విద్యాధికారి రాధాకృష్ణకు ఉత్తమ అడ్మినిస్ట్రేటర్‌గా అవార్డును రాష్ట్ర ప్రభుత్వం అందించింది. మెదక్ జిల్లా ప్రైవేట్ పాఠశాల అసోసియేషన్ తరఫున మంగళవారం ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మెదక్ జిల్లా ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్ చౌదరి, ఉమ్మడి మెదక్ జిల్లా ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ కోశాధికారి జుబేర్ అహ్మద్, మెదక్ జిల్లా ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రవీందర్, సీతారాం, గంగాధర్ గౌడ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ స్థల పరిశీలన



మాట్లాడుతున్న మాధవానంద సరస్వతీ

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని నాగ్సాన్‌పల్లిలో నూతనంగా నిర్మించబోయే పోచమ్మ ఆలయానికి రంగంపేట పీఠాధిపతి మాధవానంద సరస్వతీస్వామి మంగళవారం స్థలాన్ని పరిశీలించారు. పురోహితుడు ఉమాశంకరశర్మ, సర్పంచ్ ఎల్లం, గ్రామస్తులు పాల్గొన్నారు.

'ప్లాట్లను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోండి'



ప్లాట్ల పత్రాలతో బాధితులు

మనోహరాబాద్(తూప్రాన్): కాయకష్టం చేసి కొనుగోలు చేసిన వెంచర్ ప్లాట్లను అక్రమంగా ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు బాధితులు మంగళవారం ప్లాట్ల వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే మండలంలోని కాళ్లకల్ గ్రామ శివారులోని ఆర్‌ఆర్‌సీ వెంచర్‌లో ప్లాట్లు కొన్నామన్నారు. ఈ ప్లాట్లను కాళ్లకల్‌కు చెందిన సీతారాంరెడ్డి, గిరిధర్‌రెడ్డి, మురళీధర్‌రెడ్డిలు తమ పట్టా భూమి అని ఆక్రమించుకున్నారని వాపోయారు. ఆరు నెలల క్రితం లేనిది ఇప్పుడు కబ్జా చేసి ప్రహరీ నిర్మించారని, వెంచర్ ప్రధాన రహదారిని ధ్వంసం చేశారని తెలిపారు. తమకు న్యాయం జరిగే వరకు పోరాడతామన్నారు. ఈ విషయమై వారిని ప్రశ్నిస్తే భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, ప్రాణహాని ఉన్నదని చెప్పారు. అనంతరం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఫిర్యాదు చేశారు. కాగా ఆర్‌ఆర్‌సీ వెంచర్‌లో ప్లాట్లు కొన్న వారిలో మంజుల, లావణ్య, ఉమ్మారెడ్డి, రాజు, శ్రీధర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

నేటి నుంచి చాకరిమెట్లలో విగ్రహ ప్రతిష్ఠ

శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధిలోని చాకరిమెట్ల శ్రీ సహకార ఆంజనేయస్వామి ఆలయం వద్ద నూతనంగా నిర్మించిన సీతారామచంద్రస్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవానికి నిర్వాహకులు ముమ్మరంగా ఏర్పాట్లు చేశారు. దాత దశరథ్‌రెడ్డి ఆలయ నిర్మాణం చేపట్టగా ఈ నెల 22 నుంచి 30 వరకు విగ్రహ ప్రతిష్ఠ నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు వేద పండితుడు శాస్త్రుల వామనశర్మ తెలిపారు. 22 నుంచి 24 వరకు విగ్రహ ప్రతిష్ఠ, 25 నుంచి 30 వరకు రామతారకమంత్ర హోమం, 30న సీతారామచంద్రస్వామి కల్యాణం నిర్వహించనున్నట్లు చెప్పారు.

గర్భిణులు పోషకాహారం తీసుకోవాలి

ఐసీడీఎస్ సూపర్‌వైజర్ భారతి



చిలప్‌చెడ్(నర్సాపూర్): చిట్కుల్ అంగన్‌వాడీలో వంట చేస్తున్న దృశ్యం

టేక్మాల్(మెదక్): గ్రామాల్లోని గర్భిణులు, బాలింతలు తీసుకునే పౌష్టికాహారంలో ఎటువంటి నిర్లక్ష్యం చేయరాదని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ భారతి సూచించారు. మంగళవారం టేక్మాల్ గ్రామ పంచాయతీ పరిధిలోని గొల్లగూడెం గ్రామంలో ఐదు అంగన్‌వాడీ సెంటర్‌లు కలిసి గర్భిణులు, బాలింతలకు పోషణ పక్వాడ్ వారోత్సవాల్లో భాగంగా అవగాహన కల్పిస్తూ, ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పోషణ పక్వాడ్ కార్యక్రమం ఏప్రిల్ 3 వరకు కొనసాగుతుందని, అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో విధిగా నిర్వహించాలని తెలిపారు. గర్భిణులు, బాలింతలు ఆకుకూరలతో పాటూ, పాలు, గుడ్లు తీసుకోవాలన్నారు. పోషకాహారం కల్గిన ఆహారాన్ని తీసుకుంటేనే ఆరోగ్యంగా ఉంటామన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్‌లు ప్రేమలత, సుమిత్ర, బుజ్జమ్మ, రాజేశ్వరీ, లక్ష్మి, నాగమణి, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

చిలప్‌చెడ్(నర్సాపూర్): పోషకాహారంతోనే ప్రతీ ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని మండల ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సంతోషిమాత అన్నారు. మంగళవారం మండలంలోని చిట్కుల్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం -1 లో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పలువురి దంపతులతో రాగులతో వంటకాలు తయారు చేయించారు. అనంతరం గర్భిణులు, బాలింతలు, మహిళలు పోషకాహారం భుజిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా సంతోషిమాత మాట్లాడుతూ.. వచ్చే నెల 3 వరకు పోషణ పక్వాడ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. తక్కువ ధరలో, ఇంట్లోనే ఉండే పోషక పదార్థాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ శ్యామల, తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

ఖేడ్ డిపో మేనేజర్ మల్లేశయ్య



మాట్లాడుతున్న డిపో మేనేజర్ మల్లేశయ్య

రేగోడ్(మెదక్): ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని నారాయణఖేడ్ ఆర్టీసీ డిపో మేనేజర్ మల్లేశయ్య అన్నారు. మండలంలోని పోచారం గ్రామంలో మంగళవారం ప్రజల వద్దకే ఆర్టీసీ కార్యక్రమాన్ని నిర్వహించారు. పోచారం మీదుగా జహీరాబాద్‌కు మధ్యాహ్నం వేళలో ఒక బస్సు సర్వీసును నడపాలని పోచారం సర్పంచ్ సునీల్ కుమార్ ఖేడ్ డిపో అధికారులను కోరారు. ఈ సందర్భంగా ఖేడ్ డిపో మేనేజర్ మాట్లాడుతూ.. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షితంగా ఉంటుందని తెలిపారు. శిక్షణ పొందిన డ్రైవర్లు ఉండటంతో గమ్యానికి క్షేమంగా చేరుకోవచ్చని సూచించారు. ఆర్టీసీ సేవలను వినియోగించుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో మార్కెటింగ్ సెల్ ఇన్‌చార్జ్ పాండు, గొల్ల బసిరాం, అంజయ్య, విఠల్, వీరయ్య, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అనుమతి లేని నిర్మాణాలపై చర్యలు



నోటీసులు ఇస్తున్న ఎంపీఓ లక్ష్మీనర్సయ్య

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలో అనుమతులు లేకుండా గోదాంలు, భవనాలను నిర్మిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని ఎంపీఓ లక్ష్మీనర్సయ్య అన్నారు. మంగళవారం మండలంలోని కాళ్లకల్ గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కలెక్టర్ ఆదేశాలకు గ్రామంలో, పరిశ్రమల వాడలో తిరిగి అనుమతులు లేని వారికి నోటీసులు అందించినట్లు తెలిపారు. కాగా అనుమతులు లేని 4 షెడ్లకు నోటీసులిచ్చినట్లు తెలిపారు. దళారులను నమ్మి పోసపోవద్దన్నారు. వీరి వెంట కార్యదర్శి శంకర్, తదితరులున్నారు.

సీఎంఆర్‌ఎఫ్ పేదలకు వరం



చెక్కులు అందిస్తున్న దృశ్యం

మెదక్ మున్సిపాలిటీ: సీఎంఆర్‌ఎఫ్ పేదలకు వరంలా మారిందని ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి అన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్స పొందిన వారికి 24 మంది లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో మెదక్ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు లావణ్యరెడ్డి, మెదక్ ఆత్మ కమిటీ చైర్మన్ అంజాగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ హనుమంత్ రెడ్డి, కోఆప్షన్ నెంబర్ సయ్యద్ ఉమర్, సర్పంచ్‌లు శ్రీకాంత్, నర్సింలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆహ్వానం



ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రికను అందిస్తున్న సీపీఎం నాయకులు

నర్సాపూర్: ఈనెల 25న మెదక్‌లో సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించే బహిరంగ సభలో పాల్గొనాలని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డిని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లేశం ఆహ్వానించారు. సీపీఎం ఆధ్వర్యంలో జన చైతన్య యాత్ర కొనసాగుతుందని, సభలో పాల్గొనాలని మల్లేశం ఎమ్మెల్యేను కోరారు. సీపీఎం నాయకులు ఉన్నారు.

జన చైతన్య యాత్రను జయప్రదం చేయండి

కొల్చారం(నర్సాపూర్): కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజావ్యతిరేక, సామ్యవాద, లౌకిక న్యాయ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 25న రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న జన చైతన్య బస్సు యాత్రను జయప్రదం చేయాలని సీపీఎం మెదక్ జిల్లా కార్యదర్శి నర్సమ్మ అన్నారు. మంగళవారం మండల కేంద్రం కొల్చారంలో యాత్రకు సంబంధించి పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కార్పొరేట్ విధానాలను వ్యతిరేకించేందుకు, ప్రజాస్వామ్యాన్ని సామాజిక న్యాయాన్ని కాపాడుకునేందుకు సీపీఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన జన చైతన్య యాత్రలు రాష్ట్రంలో జరుగుతున్నాయన్నారు. దానిలో భాగంగానే మార్చి 24న నిజాంబాద్‌లో మూడవ యాత్ర ప్రారంభమై మెదక్‌కు 25న జిల్లాలోని రామాయంపేట మండలానికి చేరుకుంటుందన్నారు. అదేరోజు మెదక్ లో నిర్వహించే బహిరంగ సభకు కార్మికవర్గం, రైతులు తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి సతయ్య, రాములు, శేఖర్, రాజు పాల్గొన్నారు.



చిన్నశంకరంపేట(మెదక్): పచ్చడి తాగుతున్న విద్యార్థులు



తూప్రాన్: పట్టణంలో..

పాఠశాలల్లో ఉగాది వేడుకలు

తూప్రాన్: పట్టణంలోని గీతా స్కూల్ ఉగాది వేడుకలను విద్యార్థులు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. తెలుగు ఉపాధ్యాయులు భిక్షపతి, స్వామి ఉగాది విశిష్టతను వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పి.రామాంజనేయులు, చైర్ పర్సన్ పి ఉష, పాఠశాల ప్రిన్సిపాల్ సీహెచ్. వెంకట కృష్ణారావు, ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ప్రేంరాజ్, ఉపాధ్యాయులు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని చందాపూర్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉగాది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి హెచ్‌ఎం జహిరొద్దీన్, ఉపాధ్యాయురాలు శోభరాణి పచ్చడిని తయారు చేశారు. హెచ్‌ఎం స్వప్న, ఉపాధ్యాయుడు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న మురళీపంతులు

పెద్దశంకరంపేట(మెదక్): ఈనెల 23న పెద్దశంకరంపేట మండలంలో నిర్వహించే బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు మురళీపంతులు అన్నారు. మంగళవారం స్థానిక బీఆర్‌ఎస్ కార్యాలయంలో ఎంపీపీ శ్రీనివాస్, జెడ్పీటీసీ విజయరామరాజు, మండల సర్పంచ్‌లు, ఎంపీటీసీలతో పాటు ప్రజా ప్రతినిధులతో కలిసి సమావేశం నిర్వహించి, ఆయన మాట్లాడారు. ఈనెల 23న జరగబోయే ఆత్మీయ సమ్మేళనానికి కార్యకర్తలు, అభిమానులు, ప్రజాప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ చాకరిమెట్లలో ఎమ్మెల్సీ పూజలు



శివ్వంపేట(నర్సాపూర్): ఉమ్మడి జిల్లాలో ప్రసిద్ధి చెందిన చాకరిమెట్ల సహకార ఆంజనేయస్వామిని శాసనమండలి విప్, ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు మంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఫౌండర్, చైర్మన్ ఆంజనేయశర్మ ప్రత్యేక పూజలు చేసి, హోమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

◆ ఆర్థికసాయం అందజేత

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని రత్నాపూర్ గ్రామానికి చెందిన చెమ్మని మల్లమ్మ అనారోగ్యంతో మంగళవారం మృతి చెందింది. దీంతో ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, జెడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తా రూ.5 వేల చొప్పున ఆర్థికసాయం పంపించడంతో స్థానిక ప్రజాప్రతినిధులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ వాణి, సర్పంచ్ సాలమ్మ, బీఆర్‌ఎస్ నాయకులు రాంమోహన్‌రెడ్డి, యదగిరి ఉన్నారు.

◆ బస్సుజాత పోస్టర్ ఆవిష్కరణ



కౌడిపల్లి(నర్సాపూర్): మండల కేంద్రం కౌడిపల్లిలో సీపీఎం ఆధ్వర్యంలో ఈనెల 25న జరిగే బస్సుజాత కార్యక్రమం వాల్‌పోస్టర్ మంగళవారం ఆవిష్కరించారు. సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యురాలు నర్సమ్మ ఆధ్వర్యంలో వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. ప్రజాసమస్యల పరిష్కారంలో సీపీఎం ముందుంటుందన్నారు. ఈనెల25న మెదక్ జిల్లాలో బస్సుజాత జరుగుతుందని విజయవంతం చేయాలన్నారు.

◆ శివ్వంపేటకు బదిలీ అయిన ఆర్‌ఐ

మనోహరాబాద్(తూప్రాన్): మండల తహసీల్దార్ కార్యాలయంలో ఆర్‌ఐగా పనిచేస్తున్న సునీల్ చౌహాన్‌ను శివ్వంపేటకు బదిలీ అయ్యారు. శివ్వంపేటలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న దీక్షిత్ మనోహరాబాద్‌కు వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్‌ఐ చౌహాన్‌ను వీఆర్‌ఏలు సన్మానించి వీడ్కోలు పలికారు.

◆ పరీక్ష కేంద్రాల పరిశీలన

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రం చేగుంటలోని ఇంటర్ పరీక్ష కేంద్రాలను ఇంటర్ పరీక్షల జిల్లా నోడల్ అధికారి సత్యనారాయణ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో 31 పరీక్ష కేంద్రాల్లో ఇంటర్ విద్యార్థులు పరీక్షలు రాస్తున్నట్లు తెలిపారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయని నోడల్ అధికారి తెలిపారు.

◆ మొక్కల పరిశీలన

కౌడిపల్లి(నర్సాపూర్): మండల కేంద్రం కౌడిపల్లిలో 765డీ జాతీయ రహదారి వెంట మొక్కలు నాటే పనులకు ఇన్‌చార్జి ఎంపీఓ వెంకటేశం, ఉపాధిహామీ ఏపీఓ పుణ్యదాస్ పరిశీలించారు. జిల్లా అధికారులు ఆదేశాల మేరకు జాతీయ రహదారి వెంట మూడు వరసల్లో మొక్కలు నాటి సంరక్షించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

◆ షేడ్‌నెట్ ఏర్పాటు చేయాలి

చిలప్‌చెడ్(నర్సాపూర్): గ్రామాల్లోని నర్సరీల్లో వేసవి కాలంలో మొక్కలు కాపాడుకోవడానికి తప్పనిసరిగా షేడ్‌నెట్ ఏర్పాటు చేసుకోవాలని ఎంపీడీఓ శశిప్రభ అన్నారు. మంగళవారం ఆమె మండలంలోని సోమక్కపేట్ పంచాయతీ రికార్డులు, గ్రామంలోని నర్సరీని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి అధికారులు, పాలకులతో పాటు, గ్రామస్తుల సహకారంతోనే సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ స్రవంతి, బీఆర్‌ఎస్ మండల ఉపాధ్యక్షుడు లక్ష్మణ్, ఇన్‌చార్జ్ కార్యదర్శి భూమేష్, తదితరులు పాల్గొన్నారు.

◆ నిరుద్యోగుల నిరసన

రేగోడ్(మెదక్): టీఎస్‌పీఎస్సీ లీకులకు వ్యతిరేకంగా మండల కేంద్రం రేగోడ్‌లో మంగళవారం నిరుద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మహేశ్, అజయ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కుల రక్షణకు కృషి



మాట్లాడుతున్న ఎంపీపీ నర్సింగ్‌రావు, ఆయా శాఖల అధికారులు

నర్సాపూర్: ఆయా శాఖల అధికారుల సహకారంతో బాలల హక్కులను కాపాడేందుకు కృషి చేస్తామని ఎంపీపీ అధ్యక్షుడు నర్సింగ్‌రావు అన్నారు. మంగళవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన మండల బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆయా శాఖలకు చెందిన అధికారుల సహకారంతో బాలల హక్కులు కాపాడడంతో పాటు బాలల స్నేహపూర్వక గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. గ్రామాల్లో గ్రామస్థాయి బాలల హక్కుల పరిరక్షణ కమిటీలు ఏర్పాటు చేయాలని ఆయన అధికారులను కోరారు. బాలకార్మికులు, అక్రమ దత్తత, బాల్య వివాహాలు, పిల్లలపై వేధింపులు తదితర అంశాలపై దృష్టి పెట్టి ఆయా ఇబ్బందుల నుంచి బాలలను కాపాడేందుకు అందరం కలిసి కట్టుగా కృషి చేద్దామని అన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ మార్టిన్‌లూథర్, ఎస్‌ఐ శివకుమార్, మున్సిపల్ కమిషనర్ వెంకట్‌గోపాల్, సీడీపీఓ హేమభార్గవి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు జితేందర్‌రెడ్డి, ఎంఈఓ బుచ్చానాయక్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, జిల్లా బాలల పరిరక్షణ విభాగం సిబ్బంది ఆంజనేయులు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పట్టుదలతో చదువుకోవాలి



మాట్లాడుతున్న జెడ్పీటీసీ మహేశ్‌గుప్తా

శివ్వంపేట(నర్సాపూర్): విద్యార్థులు పట్టుదలతో చదువుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని జెడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తా అన్నారు. మంగళవారం శివ్వంపేట ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులతో అవగాహన సదస్సు నిర్వహించారు. పదిలో మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థికి రూ.10 వేలు, రెండవ ర్యాంకు విద్యార్థికి రూ.5 వేల నగదు అందజేస్తానని చెప్పారు. మండలంలోని 650 మంది పదో తరగతి విద్యార్థులందరికి పరీక్ష సామగ్రి అందిస్తానని చెప్పారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

వెల్దుర్తి మండలం ధర్మారం గ్రామంలో నిర్మిస్తున్న ఉమా ధర్మలింగేశ్వర ఆలయ నిర్మాణానికి రూ.51,000 వేల నగదు విరాళం సర్పంచ్ శంకర్ రెడ్డి బృందానికి అందజేశారు. కార్యక్రమంలో ఆలయ నిర్మాణ నిర్వాహకులు, సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, ఉప సర్పంచ్ పద్మ, బీఆర్‌ఎస్ నాయకులు కృష్ణారావు, పోచగౌడ్, గౌరిశంకర్, కొండల్, లక్ష్మి నర్సయ్య, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

నేరాల నియంత్రణకే 'కమ్యూనిటీ కనెక్ట్'

తూప్రాన్ డీఎస్పీ యాదగిరిరెడ్డి



మాట్లాడుతున్న డీఎస్పీ యాదగిరిరెడ్డి

వెల్దుర్తి(తూప్రాన్): మాసాయిపేట మండలంలోని కొప్పులపల్లిలో వెల్దుర్తి పోలీస్ శాఖ, మండల కేంద్రం మాసాయిపేటలో చేగుంట పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వేర్వేరుగా కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా సరైన పత్రాలులేని పలు ద్విచక్ర వాహనాలు, ఆటోలు సీజ్ చేశారు. ఆన్‌లైన్ మోసాలు ఇటీవల పెరుగుతున్న దృష్ట్యా సైబర్ నేరాలపై ఆయా గ్రామాల్లో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తూప్రాన్ డీఎస్పీ యాదగిరిరెడ్డి, తూప్రాన్ సీఐ శ్రీధర్, ఎస్‌ఐలు మధుసూదన్‌గౌడ్, సురేశ్‌కుమార్, సందీప్ ఎడ్డి, రవికాంతరావు, మాసాయిపేటలో రామాయంపేట సీఐ చంద్రశేఖర్‌రెడ్డి, సర్కిల్ ఎస్‌ఐలు ప్రకాశ్‌గౌడ్, సుభాష్‌గౌడ్, రంజిత్, నర్సింలు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ



పరీక్ష సామగ్రితో విద్యార్థులు

టేక్మాల్(మెదక్): పదవ తరగతి వార్షిక పరీక్షల్లో ప్రతి ఒక్క విద్యార్థి ఆందోళనకు గురి కాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసి మొదటి తరగతిలో ఉత్తీర్ణత సాధించాలని టేక్మాల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సంగమేశ్వర్ గౌడ్ తెలిపారు.మంగళవారం టేక్మాల్ మండల పరిధిలోని కుసంగిలో చైతన్య యూత్ అధ్యక్షులు సంగమేశ్వర్ గౌడ్ సహకారంతో చైతన్య యూత్ ఆధ్వర్యంలో కుసంగి ఉన్నత పాఠశాలలో 10 వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉన్నత పాఠశాల హెచ్‌ఎం గోవర్ధన్ రాథోడ్, మాజీ సర్పంచ్ మొగుల్ రెడ్డి, సీనియర్ నాయకులు రామగళ్ల అంజయ్య, పాఠశాల విద్యా కమిటీ మాజీ చైర్మన్ నారాయణగౌడ్, మండల ఎన్‌ఎస్‌యూఐ ప్రధాన కార్యదర్శి వెంకట్‌గౌడ్, యూత్ కార్యవర్గ సభ్యులు అనిల్‌గౌడ్, మల్లేశ్‌గౌడ్, ప్రసాద్‌గౌడ్, అంజిగౌడ్, గజానంద్, పాండు, అభిలాష్, కృష్ణ, మురళి, ప్రసాద్ పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన అధికారులు



నర్సాపూర్ అర్బన్ పార్కులో మొక్కలు నాటుతున్న అటవీ శాఖ అధికారులు, సిబ్బంది

నర్సాపూర్: ప్రపంచ అటవీ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం స్థానిక అటవీ శాఖ అధికారులు అటవీలో మొక్కలు నాటారు. స్థానిక అటవి శాఖ రేంజ్ అధికారి అంబర్‌సింగ్ ఆధ్వర్యంలో సిబ్బంది అర్బన్‌పార్కులో పలు మొక్కలు నాటారు. సెక్షన్ ఆఫీసర్ బాలేశ్ , సిబ్బంది పాల్గొన్నారు.

పెద్దశంకరంపేట(మెదక్): ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటిన మొక్కలను సంరక్షించుకోవాలని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ వికాస్ అన్నారు. మంగళవారం స్థానిక ఫారెస్ట్ రేంజ్ కార్యాలయంలో అటవీశాఖ అధికారులతో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎల్పీవో ప్రవీణ్, సర్పంచ్ లక్ష్మి, సిబ్బంది మనస్విని, స్రవంతి, తదితరులున్నారు.

'కంటివెలుగు' ప్రారంభం



రామాయంపేట(మెదక్): కంటివెలుగు క్యాంప్‌ను ప్రారంభిస్తున్న కౌన్సిలర్

రామాయంపేట(మెదక్): మున్సిపాలిటీ ఆరో వార్డు కౌన్సిలర్ శోభ ఐదో వార్డులో కంటివెలుగు క్యాంప్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ చంద్రం, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు సరాపు యాదగిరి, మున్సిపల్ కౌన్సిలర్లు గజవాడ నాగరాజు, దేమె యాదగిరి, సుందర్‌సింగ్, చిలుక గంగాధర్, బొర్ర అనిల్‌కుమార్, నాయకులు కొండల్‌రెడ్డి, రాజు, కిషన్, యాదగిరి, మల్యాల కిషన్ పాల్గొన్నారు.

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని చిన్నగొట్టిముక్ల గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని ఎంపీపీ కల్లూరి హరికృష్ణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాలమణి, ఎంపీటీసీ దశరథ్, ఉప సర్పంచ్ భిక్షపతిరావు, వైద్యురాలు ప్రియాంక, బీఆర్‌ఎస్ నాయకులు నారాయణరావు, యదగిరిరావు, పాపయ్యచారి, హర్షనాయక్ తదితరులు ఉన్నారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు



నర్సాపూర్: పూజలు చేస్తున్న అర్చకుడు

నర్సాపూర్: పట్టణంలోని బస్టాండ్ హనుమాన్ ఆలయంలో మంగళవారం అమావాస్యను పురస్కరించుకొని ప్రత్యేక పూజలు చేపట్టారు. ఆలయ అర్చకుడు హరిప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజల అనంతరం అన్న ప్రసాదం భక్తులకు అందజేశారు. కాగా ప్రతీ అమావాస్య రోజున ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు చేసి, అన్నదానం ఉంటుందని ఆలయ అర్చకుడు చెప్పారు.

కౌడిపల్లి(నర్సాపూర్): మండల కేంద్రం కౌడిపల్లిలో గౌడసంఘం ఆధ్వర్యంలో నిర్మించిన రేణుకా ఎల్లమ్మ ఆలయంలో కంచన్‌పల్లి గ్రామానికి చెందిన ఎన్‌ఆర్‌ఐ పట్లూరి బాలకిషన్‌రావు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద అన్నదానం ఏర్పాటు చేశారు. ఆలయ అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో గౌడసంఘం నాయకులు దుర్గాగౌడ్, పండరీకంగౌడ్, కృష్ణాగౌడ్, మనోహర్‌గౌడ్, సుధాకర్‌రావు పాల్గొన్నారు.